గుట్టుగా కొనసాగుతున్న మట్కా

- ఆగని గుట్కా విక్రయాలు
- టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు
- చోద్యం చూస్తున్న లోకల్ పోలీసులు

గుట్కా నిల్వలు స్వాధీనం చేసుకొన్న టాస్క్ ఫోర్స్ టీం

వరంగల్ క్రైమ్, ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ) : ఓరుగల్లు నగరంలో అక్రమ దందాలు జోరుగా సాగు తున్నాయి. ఇల్లీగల్ దందాలపై లోకల్ పోలీసులు కుమ్ముకు కావడంతో అక్రమ వ్యాపారాలు ఆగడం లేవు. అక్రమార్జన కోసం అక్రమార్కులు చేసే అక్రమ వ్యాపారాలను అరికట్టాల్సిన పోలీసులే అదనపు ఆదాయం కోసం అడ్డదారులు తొక్కుతుండటంతో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలను దర్జాగా కొనసాగిస్తున్నారనే ఆరోపణలున్నాయి.విస్తృత పోలీస్ సిబ్బంది,నెట్ వర్క్ కలిగిన లోకల్ పోలీసులకు తెలియని సమాచారం టాస్క్ ఫోర్స్ పోలీసులకు చేరుతుండటంను బట్టేస్థానిక ఠాణా ఫోర్స్ పనితీరును తెలియజేస్తోంది. పోలీసు అధికారులు అక్రమ దందాలపై ఉక్కుపాదం మోపకపోవడంను బట్టే మామూళ్ళ మత్తులో మునిగితెలుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

--మాస్ ఏరియాల్లో మట్కా...

వరంగల్ నగరంలోని మాస్ ఏరియాల్లో మట్కా జోరుగా సాగుతోంది.వందకు వెయ్యి రూపాయాలు వస్తాయనే ఆశను చూవుతుండటంతో రెక్కలు ముక్కలు చేసుకొని పొద్దాంతా కష్టపడే కార్మికులు కుటుంబ ఆర్థిక అవసరాలు తీర్చడం కోసమై ఆశపడి మోస పోతున్నారు.లేబర్ ఏరియాల్లో సాయంత్రం వేళ నంబర్లు వ్రాసే బెట్టింగ్ ఆటే మట్కా (సట్టా). గతంలో విచ్చలవిడిగా సాగే ఆటను అప్పటి పోలీసు ఆఫీసర్లు కట్టుదిట్టంగా కట్టడి చేశారు.ఈ మధ్య మళ్ళీ మట్కా జోరు మొదలైంది. వందపందెం కాస్తే పది రెట్లు అధికం అంటే వెయ్యి రూపాయాలు వస్తాయనే బెట్టింగ్స్ మళ్లీ ఊపందు కొంటుంది.ఠాణాలకు ఎసైలు పెరిగిన ఇల్లీగల్ దందాలకు బ్రేకులు వేయలేక పోతున్నారు.పైసలు పెట్టి పోస్టింగ్స్ పొందిన పోలీస్ ఆఫీసర్లు పై అధికారుల మాటాలనే కాదు ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్ బుడిదగడ్డ ఏరియా లో నిర్వహిస్తున్న మట్కా కేంద్రంపై వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడి చేశారు.సట్టా వ్రాస్తున్న బండి.రాజు (39) ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొన్నారు.అతని వద్ద నుండి 73 వందల 20 రూపాయల నగదు, మట్కా గేమ్ స్లిప్స్ స్వాధీనం చేసుకున్నారు.టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ బాబులాల్ నేతృత్వంలో దాడి చేశారు.

--గుట్టుగా గుట్కా....

ప్రాణాంతకమైన గుట్కా, పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై తెలంగాణ సర్కార్ నిషేధం విధించింది. కానీ అధిక లాభాలు ఆర్జించి పెట్టె నిషేధిత గుట్కా, పొగాకు ఉత్పత్తులను కిరాణాం షాపుల్లో బహిరంగ అమ్మకాలు చేస్తున్నారు. గుట్కా విక్రయాలపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు భీమారం లోని రెండు కిరాణా షాపులపై దాడి చేశారు. వుకంటి రమణారెడ్డి,ఆకుల రాజమౌళి ల షాపులపై టాస్క్ ఫోర్స్ ఇన్స్ పెక్టర్ మేకల రంజిత్ కుమార్ నేతృత్వంలో దాడి చేశారు.ఈ దాడిలో 12 వేల ఒక వంద రూపాయల విలువ చేసే 10 రకాల గుట్కా, పొగాకు ఉత్పత్తుల నిల్వలను పట్టుకొన్నారు.

క్రైం న్యూస్

యూరియా నీళ్లు తాగి పది మేకలు మృతి

మృతి చెందిన మేకల వద్ద రోదిస్తున్న యజమానురాలు

చెన్నారావుపేట,ఏప్రిల్ 17(ఆంధ్రప్రభ):యూరియానీళ్లు తాగి పది మేకలు మృతి చెందిన ఘటన చెన్నారావుపేట మండలం ఖాదరుపేట గ్రామంలో గురువారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన చెవ్వ రవి,సింగిరెడ్డి సాయిరెడ్డి లు వ్యవసాయం చేసుకుంటూ మేకలను పెంచుతున్నారు. రోజువారీ మాదిరిగా తమ మేకలను మేపడానికి బయటకు తీసుకెళ్లగా ఓ వ్యవసాయ బావి వద్ద యూరియా కలిపిన బకెట్లోని నీళ్లు తాగి పది మేకలు మృత్యువాతపడినాయి. కాగా రైతు కొద్దిరోజుల క్రితం యూరియా కలిపిన బకెట్లో ఇటీవలే కురిసిన వర్షాలకు నీళ్లు నిండడంతో, ఆ నీళ్లు తాగి పది మేకలు ఒకేసారి మృతి చెందినట్లు తెలిపారు. మేకల మృతితో సుమారు రూ. 1.50లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధితులు రోదిస్తూ చెప్పారు. చనిపోయిన మేకల వద్ద బాధితులు దీనంగా రోధించారు. బాధిత కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి పరామర్శించి ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని కోరారు.

మద్యం మత్తులో పట్టుబడుతున్న మందుబాబులు

-వరంగల్ ట్రాఫిక్ ఠాణాలోనే 51 మంది
-6 గురికి రెండేసి రోజుల జైలు శిక్ష
-హుజురాబాద్ సబ్ జైలుకు తరలింపు
-45 మందికి జరిమానాలు

హుజురాబాద్ జైలుకు తరలిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

వరంగల్ క్రైమ్, ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ) : ఓరుగల్లు నగరంలో డ్రంకన్ అండ్ డ్రైవ్ టెస్టులను పెంచారు.ఒక్క వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే ఒక్క రోజే 51 మంది మందుబాబులు డ్రంకన్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడ్డారు.వారిలో 6 గురికి రెండేసి రోజుల జైలు శిక్షను మేజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం విధించారని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ రామకృష్ణ తెలిపారు. జైలు శిక్షపడ్డ 6 గురిని హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు. మిగతా 45 మందికి 57 వేల,6 వందల రూపాయల జరిమానా విధించారు. ములుగు జిల్లా ఏటూరునాగారంకు డ్రైవర్ చెందినకావేరినాగేష్(24)హన్మకొండ జిల్లా దేవునూరుకు చెందిన డ్రైవర్ దిడ్డి రాజేష్ (30)వరంగల్ కాశిబుగ్గకు చెందిన కూలీ జీడీ రాజు(39), ఏనుమాములకు చెందిన అర్జం స్వామి (45), ఆంధ్ర ప్రదేశ్ ఏలూరుకు చెందిన డ్రైవర్ముదండి దత్త చైతన్య (27), ఉత్తరప్రదేశ్ కు చెందిన డ్రైవర్ ఇచ్చారం (31), వరంగల్ ఎస్ ఆర్ నగర్ కు చెందిన మెస్త్రీమ్రనుపటి శ్రీను, (34) లకు రెండేసి రోజుల జైలు శిక్ష పడింది.అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండానే వాహనాలు నడిపిన ముగ్గురికి 35 వందల జరిమానాను విధించారని వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ తెలిపారు.

ఉరి పెట్టుకొని వ్యక్తి మృతి

మృతుడు సదానందం

బేకుమట్ల,ఏప్రిల్ 17(ఆంధ్రప్రభ) : సేద బావి దూలానికి చీరను కట్టుకొని ఉరి వేసుకున్న సంఘటన భూపాలపల్లి జిల్లా బేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ (వి) గ్రామంలో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన పెండెం సదానందం (51) బుధవారం రాత్రి కుటుంబ సభ్యులు ఇంట్లో నిద్రించగా సదానందం ఆరుబయట పడుకున్నాడు. గురువారం తెల్లవారి జామున ఉదయం 5 గంటలకు కుటుంబ సభ్యులు చూసేసరికి సదానందం కనబడపోవడంతో చుట్టూ పక్కల చూడగా ఇంటి ముందు ఉన్న సేద బావి దూలానికి చీర కట్టుకొని బావిలో దూకి ఆత్మహత్య చేసుకుని మృతిచెందాడు గత కొద్ది కాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని ఆ కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని భార్య పెండం అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

పిచ్చికుక్క దాడిలో వృద్ధురాలికి గాయాలు

గాయపడ్డ వృద్ధురాలు

కేసముద్రం, ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ):

పిచ్చికుక్క దాడిలో ఓ వృద్ధురాలికి తీవ్ర గాయాలైన సంఘటన ఉప్పరపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుందికేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో ఎండి మెహబూబి అనే వృద్ధురాలు ఇంటిదగ్గర పని చేసుకుంటుండగా ఓపిచ్చికుక్క వచ్చి కరవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. దింతో ఆ వృద్ధురాలిని మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ కి తరలించారు.

ఉరి వేసుకొని వ్యక్తి మృతి

ఖిలావరంగల్, ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ) : లుంగితో ఫ్యాన్‌కు ఉరివేసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి గుంటూరుపల్లిలో జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు, మామునూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా, సంగెం మండలం, గుంటూరుపల్లి గ్రామానికి చెందిన పెనుముచ్చు శ్రీనివాస్ (51) తండ్రి కోటేశ్వర్ రావు కుటుంబ కలహాలతో బుధవారం రాత్రి సుమారు 8.40 గంటలకు లుంగీతో తన ఇంటిలోని ఫ్యాన్ కు ఉరివేసుకొని మృతి చెందాడు. ముందుగా శ్రీనివాస్ ను అతని భార్య చూసి అరవడంతో వెనుక గదిలో ఉన్న అతని తల్లి పరుగెత్తుకొని వచ్చి చూసేసరికి ఉరి వేసుకొని ఫ్యాన్ కు వేలాడుతున్నాడు. అనంతరం వారి సమీప బందువుకు చెప్పడంతో వారు వెంటనే 108 కి కాల్ చేయగా వచ్చిన సిబ్బంది పరీక్షించి అతడు మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తల్లి పెనుముచ్చు జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మామునూర్ సిఐ ఓ రమేష్ తెలిపారు.

వ్యభిచార ముఠా గుట్టురట్టు చేసిన టాస్క్ ఫోర్స్

- రహస్యంగా ఇంట్లోనే నిర్వహణ
- ఇతర ప్రాంతాల మహిళలతో దందా
- నర్సంపేట మాదన్నపేట రోడ్లో వ్యవహారం

స్వాధీనం చేసుకున్న సామాగ్రి

వరంగల్ క్రైమ్, ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ): మహిళల పొందును కోరుకునే వారి సంఖ్య పెరుగుతున్నట్టే వ్యభిచార నిర్వహణ కేంద్రాలు విస్తరిస్తున్నాయి. లాగ్జరీ లైఫ్ ను కోరుకునే నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలను ఎంచుకొని వారికి సునాయాసంగా డబ్బుతో పాటు సుఖం దక్కుతుందని ఆశలు కల్పించి గుట్టుగా ఎవ్వరికి ఎలాంటి అనుమానాలు రాకుండా ఇళ్ళ లోనే వ్యభిచారం నిర్వహించే సంస్కృతి కొనసాగుతోంది. ఇప్పటి వరకు నగరంలోనే గుట్టుగా సాగుతుందనుకొంటున్న వ్యభిచారం ఓరుగల్లు సమీప ప్రాంతాలకు విస్తరించింది. నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదన్నపేట రోడ్ లో గిన్నారపు ఉమ (30) తన ఇంటినే వ్యభిచార అడ్డాగా మార్చుకోంది.గత కొంతకాలంగా మొబైల్ ద్వారా మహిళల ఫోటోలు పంపుతూ బుకింగ్ చేసుకొంటూ రహస్యంగా వ్యభిచార కొంపను నిర్వహిస్తోంది.టాస్క్ ఫోర్స్ ఇన్స్ పెక్టర్ శ్రీధర్ బృందానికి పక్కా సమాచారం అందడంతో ఆకస్మిక దాడి చేశారు. బాధిత మహిళ లకు విముక్తి కలిగించి, ముగ్గురు విటులను పట్టుకొన్నారు. నిర్వాహకులిపై కేసు నమోదు చేశారు.కొయ్యల రమేష్, కొయ్యల నితిన్, విక్రమ్ లు ఇద్దరు మహిళలతో ఒప్పందము కుదుర్చుకొని వ్యభిచారం చేస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు.వెయ్యి కండోమ్ ప్యాకెట్లు, 29 హెచ్ ఐ వి నిర్ధారణ పరీక్షల కిట్లు, డిస్కావర్ బైక్, 5 మొబైల్ ఫోన్స్, 27 వందల 50 నగదును టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేసిన టాస్క్ ఫోర్స్ ఇన్స్ పెక్టర్ శ్రీధర్,ఏ ఎసై రాజేశ్వర్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణపిసిలు రాజు,నరేష్.గణేష్ లను టాస్క్ ఫోర్స్ ఏసిపి ఎలిగేటి మధుసూదన్ అభినందించారు.

స్కై విజన్ డిజిటల్‌లో చోరీ

- వివరాలు వెల్లడించిన ఎస్సై తాజుద్దీన్

దొంగతనానికి పాల్పడిన వ్యక్తి ఇంటి వద్ద లభించిన బాక్సులు

ఏటూరునాగారం,ఏప్రిల్ 17(ఆంధ్రప్రభ): మండల కేంద్రంలోని స్కై విజన్ డిజిటల్ ఆఫీస్‌లో ఈనెల 9వ తేదీన కొంతమంది చోరికి పాల్పడి సెటాప్ బాక్సులను ఎత్తుకెళ్లినట్లు ఎస్సై తాజొద్దీన్ తెలిపారు. స్కై విజన్ యజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా దొంగతనానికి పాల్పడిన వ్యక్తుల చిత్రాల వీడియో రికార్డు అయ్యిందన్నారు. ఇందులో రామన్నగూడెం గ్రామానికి చెందిన అక్కిపెల్లి రాఘవ, గార నిశాంత్ (పండు) వీరు ఆఫీస్ వద్దకు చేరుకొని పై అంతస్తులో ఉన్న బాక్సులు ఎత్తుకెళ్లారన్నారు. పక్కా సమాచారం మేరకు రాఘవ ఇంటి వద్ద ఇద్దరు పంచ్‌ల సమక్షంలో బాక్సులను రికవరి చేశామన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి దొంగతనాలు జరిగినా వెంటనే బయట పడుతాయన్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సర్వోన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే నిర్లక్ష్యంబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

వేలం తేది : 28 ఏప్రిల్ 2025న ఉ॥11.00గం॥లకు

క్ర.సం	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు
1	జూబ్లీహిల్స్	103942514052	కొడకండ్ల లిఖిత్
2	జూబ్లీహిల్స్	103942514054	కొడకండ్ల రజని
3	జూబ్లీహిల్స్	103942513659	కొంతు హేమలత

ఎట్టువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్